క్లుప్తంగా

సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నేతలు



పుష్పగుచ్ఛం ఇస్తున్న పీఏసీఎస్ చైర్మన్ అంజిరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన కార్యదర్శి జుబేర్‌పాష

ములుగు(గజ్వేల్): సీఎం కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం ములుగు మండల పీఏసీఎస్ చైర్మన్ బట్టు అంజిరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన కార్యదర్శి మహ్మద్ జుబేర్ పాష ముఖ్యమంత్రిని కలిశారు. మర్కూక్ మండలం ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌లో ఇద్దరు వేర్వేరుగా పుష్ప గుచ్ఛాలను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఉత్సవాలకు రాజరాజేశ్వరీ ఆలయం ముస్తాబు

నంగునూరు (సిద్దిపేట): మహాశివరాత్రి ఉత్సవాలకు రాజరాజేశ్వరీ ఆలయం ముస్తాబైంది. ఏటా శివరాత్రి పర్వదినాన ప్రారంభమయ్యే ఉత్సవాలు మూడు రోజుల పాటు నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అన్ని ఆలయాలకు భిన్నంగా మధ్యాహ్న సమయంలో రాజరాజేశ్వరి, శివుడి కల్యాణం ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా స్వామివారికి అర్చనలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయి. బండ్లు తిరుగుట కార్యక్రమం నిర్వహిస్తారు. .

శివపార్వతుల కల్యాణం

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండలంలోని మేదినీపూర్‌లోని శివాలయంలో శుక్రవారం శివపార్వతుల కల్యాణం కన్నుల పండువగా జరిగింది. ఉదయం ఉత్సవ మూర్తులను ఊరేగించారు. మహిళలు ఒడిబియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ విరుపాక్ష ప్రణవీరెడ్డి, మాజీ సర్పంచ్ రమేశ్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టరు మధుసూదన్‌రెడ్డి, నాయకులు రఘోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిద్ధమైన శంభు లింగేశ్వరాలయం



శంభులింగేశ్వరాలయం

దుబ్బాక: దౌల్తాబాద్ మండల కేంద్రంలోని శంభులింగేశ్వరాలయం మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైంది. ఏటా మహాశివరాత్రి సందర్భంగా మూడు రోజుల పాటు ఉత్సవాలు జరుగుతాయి. దౌల్తాబాద్, మిరుదొడ్డి, చేగుంట, రాయపోల్ మండలాల నుంచి భక్తులు భారీగా తరలివస్తారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఉత్సవాలలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు పాల్గొననున్నారు. 17వ తేదీన ప్రారంభమై 19వ తేదీన ముగియనున్నాయి. ఉత్సవాలలో అగ్ని గుండాలు తొక్కడం, ఎడ్ల బండ్ల ఊరేగింపు జరుగుతాయి.

నాగపురిలో పశు వైద్య శిబిరం



పశువును పరిక్షిస్తున్న వైద్యులు

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని నాగపురి గ్రామంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. శుక్రవారం శిబిరంలో పశువులకు వచ్చే గర్భకోశ వ్యాధి, సూడి సమస్య తదితర పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వెటర్నరీ ఏడీ రాజిరెడ్డి, మండల పశు వైద్యుడు విజయసారథి, ఎల్ఎస్ఏ సిద్దయ్య, విజయ పాల ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ సత్తయ్య, సెక్రటరీ కరుణాకర్, గోపాల మిత్రలు వెంకట్‌రెడ్డి, సాయిలు, మురళీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

21న టెన్త్ మోడల్ పరీక్ష

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరవింద్



దుబ్బాకలో మోడల్ టెస్టు కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

దుబ్బాకటౌన్: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీన దుబ్బాకలో టెన్త్ మోడల్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన అరవింద్ తెలిపారు. శుక్రవారం దుబ్బాకలోని సరస్వతీ గ్లోబల్ స్కూల్‌లో కరపత్రాలు విడుదల చేశారు. నూతన సిలబస్ ఆధారంగా విద్యారంగ ప్రముఖులతో ప్రశ్నాపత్రం తయారు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నాయకులు సాదిక్, ట్రెస్మా అధ్యక్ష, కార్యదర్శులు రవీందర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలుచోట్ల రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పండ్లు పంపిణీ చేశారు. నాయకులు మొక్కలు నాటారు. తెలంగాణ ప్రజలు ఆత్మగౌరవంతో బతికేలా కృషి చేసిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అని కొనియాడారు.

చిన్నకోడూరు(సిద్దిపేట):/ బెజ్జంకి(సిద్దిపేట): / కోహెడ(హుస్నాబాద్):/ మర్కూక్(గజ్వేల్): / జగదేవ్‌పూర్(గజ్వేల్): / వర్గల్(గజ్వేల్): / కొమురవెల్లి(సిద్దిపేట):/ ప్రశాంత్ నగర్(సిద్దిపేట): / చేర్యాల(సిద్దిపేట): / దుబ్బాకటౌన్:/ సిద్దిపేటరూరల్: / కొండపాక(గజ్వేల్): / హుస్నాబాద్‌రూరల్: /దుబ్బాకరూరల్:/ మిరుదొడ్డి(దుబ్బాక): / ములుగు(గజ్వేల్): కార్యక్రమంలో వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్, జెడ్పీటీసీ జయమ్మఅర్జున్‌గౌడ్, ఎంపీపీ లావణ్యఅంజన్‌గౌడ్, వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నరేశ్‌గౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ భూపాల్ రెడ్డి, రైతు సమితి అధ్యక్షుడు నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, మల్లేశ్ యాదవ్, ఐలేశ్ యాదవ్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



చేర్యాల(సిద్దిపేట): కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



చిన్నకోడూరు(సిద్దిపేట): చిన్నకోడూరులో ..



బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకిలో కేకును కట్ చేస్తున్న ఎంపీపీ నిర్మల, జెడ్పీటీసీ కవిత, సర్పంచ్ మంజుల



మర్కూక్(గజ్వేల్): గణేశ్‌పల్లిలో..



సిద్దిపేట మున్సిపల్ కార్యాలయంలో..



జగదేవ్‌పూర్(గజ్వేల్): జగదేవ్‌పూర్‌లో..



ములుగు(గజ్వేల్) : బస్వాపూర్‌లో..



కోహెడ(హుస్నాబాద్): కోహెడలో



వర్గల్(గజ్వేల్): వర్గల్‌లో..



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): కాకతీయ టెక్నో స్కూల్‌లో..



దుబ్బాకలో కేసీఆర్ చదువుకున్న బడిలో ..

అక్రమ అరెస్ట్‌లు సరికాదు



మాట్లాడుతున్న నాయకులు

సిద్దిపేటకమాన్: తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామని పౌరహక్కుల సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు భూపతి అన్నారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ నాయకులు అనసూయ, వెంకటలక్ష్మిని కామారెడ్డి పోలీసులు అరెస్టు చేశారని, కేసులను ఎత్తివేసి వారిని విడుదల చేయాలన్నారు. సమావేశంలో సత్తయ్య, మహేందర్, లక్ష్మణ్, యాదగిరి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి స్థలం కోసం మౌనదీక్ష



మట్టి సత్యాగ్రహ మౌనదీక్షను చేపట్టిన నర్సింహారెడ్డి

జగదేవ్‌పూర్(గజ్వేల్): తన పేరు మీద ఉన్న భూమిని తనకు కాకుండా అడ్డుపడుతున్నారని ఓ వ్యక్తి మట్టి సత్యాగ్రహ మౌనదీక్షకు దిగారు. వివరాలు ఇలా ఉన్నాయి. జగదేవ్‌పూర్ మండలంలోని తిగుల్ గ్రామానికి చెందిన నర్సింహారెడ్డి పేరిట సర్వే నంబర్ 666లో ఉన్న 30 గుంటల భూమిలో 20 ఏళ్ల క్రితం బీడీ కార్మికులకు ఇళ్ల స్థలాల కోసం పట్టాలు అందించారు. కాగా నర్సింహారెడ్డికి 60 గజాల ఇంటి స్థలం తన పేరు మీద ఉంది. ఇల్లు కట్టుకుందామనుకుంటే ఆ స్థలంలో కాలనీకి చెందిన కొంతమంది మట్టి పోశారు. మట్టి తీయాలని కోరిన కాలనీ సభ్యులు తీయకపోవడంతో శుక్రవారం ఇంటి స్థలంలోనే మట్టి సత్యాగ్రహ మౌనదీక్షను చేపట్టారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ భానుప్రకాష్‌రావు ఘటన స్థలానికి చేరుకుని నర్సింహారెడ్డికి నచ్చజెప్పారు. పండగ తర్వాత సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో దీక్ష విరమించారు.

బీజేపీతోనే అవినీతి రహిత పాలన



మాట్లాడుతున్న ఉడుత మల్లేశం

చిన్నకోడూరు(సిద్దిపేట): అవినీతి రహిత పాలన బీజేపీతోనే సాధ్యమని ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత మల్లేశం, సీనియర్ నాయకుడు విద్యాసాగర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మైలారం, కమ్మర్లపల్లి, అల్లీపూర్ గ్రామాల్లో శక్తి కేంద్రాల కార్నర్ మీటింగ్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతుందని, ఈ పాలనలో ప్రజా ప్రతినిధులు తప్ప ప్రజలు బాగుపడలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పని చేస్తుంటే, రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నేరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. అన్ని రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడమే ప్రధాన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పిట్ల పర్శరాములు, నాయకులు శివరాం గౌడ్, రాజిరెడ్డి, శ్రీనివాస్, విష్ణు చారి, అక్కి సంతోష్, సాయి, అరుణ్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెరటి కోళ్ల పెంపకంతో ఆర్థిక అభివృద్ధి



కోళ్లను పంపిణీ చేస్తున్న నాయకులు

జగదేవ్‌పూర్(గజ్వేల్): ప్రభుత్వం రాయితీపై అందించే పెరటి కోళ్ల పెంపకంతో రైతులు ఆర్థికంగా లబ్ధిపొందవచ్చని ఎంపీపీ బాలేశంగౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పెరటి కోళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్యురాలు డాక్టర్ శ్వేత మాట్లాడుతూ ఐఎల్ఎస్‌పిలో భాగంగా 75 శాతం రాయితీపై అందించే పెరటి కోళ్ల కోసం మండల వ్యాప్తంగా రెండు విడతలుగా 171 దరఖాస్తులు వచ్చాయన్నారు. మొదటి విడతగా 131 మందికి 3400 కోళ్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. మార్కెట్‌లో పెరటి కోళ్లకు డిమాండ్ ఉందన్నారు. జిల్లాలోనే జగదేవ్‌పూర్ మండలం నుంచి ఎక్కువ దరఖాస్తులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీచంద్రశేఖర్ రెడ్డి, ఉపసర్పంచ్‌లు మల్లేశం, రమేశ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, వీఏ శ్రీనివాస్, స్వామి, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు వేతనాలు చెల్లించాలి



కూలీలతో మాట్లాడుతున్న శంకర్

గజ్వేల్‌రూరల్: ఉపాధి హామీ పనులు చేసిన కూలీలకు ఏడాది గడిచినా వేతనాలు ఎందుకు చెల్లించలేదని డీబీఎఫ్ (దళిత బహుజన ఫ్రంట్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ ప్రశ్నించారు. గజ్వేల్ మండలం అనంతరావుపల్లి గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీపై పత్తి తీస్తున్న కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఆయన శంకర్ మాట్లాడుతూ కూలీలతో ఉపాధి హామీ పనులు చేయించుకొని ఇంతవరకు కూలీ డబ్బులు చెల్లించకపోవడం సరికాదన్నారు. అంతేగాకుండా కూలీలకు పనులను ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ మహేందర్, ఏపీవో సురేందర్ దృష్టికి తీసుకెళ్లగా త్వరలో చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.


కడీల తొలగింపు



కడీలను తొలగిస్తున్న రెవెన్యూ సిబ్బంది

మద్దూరు(హుస్నాబాద్): మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమీప ప్రభుత్వ భూమిలో కొంత మంది అక్రమంగా పాతిన కడీలను తహసీల్దార్ భూపతి ఆదేశాల మేరకు శుక్రవారం రెవెన్యూ అధికారులు తొలగించారు. కొన్ని రోజు క్రితం మండల కేంద్రానికి చెందిన బీడీ కార్మికులు తమకు గతంలో ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందని చెప్పి ప్రభుత్వ స్థలంలో ప్లాట్లు చేసి కడీలను ఏర్పాటు చేశారు. ఈ విషయంపై తహసీల్దార్ మాట్లాడుతూ ఈ స్థలం గోదాం నిర్మాణంతో పాటు సివిల్ సప్లయ్ ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ నిర్మాణాన్ని చేపట్టేందుకు ప్రభుత్వం యోచిస్తుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు చేపట్టామన్నారు.

బీమాచెక్కు అందజేత



ప్రమాద బీమా చెక్కును అందజేస్తున్న దృశ్యం

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని కుందనవానిపల్లి గ్రామానికి చెందిన ఏలేటి రమ ఇటీవల ప్రమాదశాస్తు మృతి చెందింది. శుక్రవారం వ్యక్తిగత బీమా కింద నామినీ రాఘవరెడ్డికి రూ.20 లక్షల చెక్కును తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ సీహెచ్ లక్ష్మణ్‌రావు అందజేశారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ ఎండీ బాబా, గ్రామ సర్పంచ్ అన్నాడి దినేష్‌రెడ్డి, ఎంపీటీసీ భానోతు ప్రవీణ సోము, ఐకేపీ సీసీలు శివ, చరణ్, రాజు పాల్గొన్నారు.

రాబోయే రోజుల్లో కేసీఆర్ ప్రధాని కావాలి

మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి



పాదయాత్రను ప్రారంభిస్తున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

మిరుదొడ్డి(దుబ్బాక): దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దిన సీఎం కేసీఆర్ రాబోయే రోజుల్లో దేశ ప్రధాని కావాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆకాంక్షించారు. బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పంజాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ ప్రధాని కావాలని ఆకాంక్షిస్తూ అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని ఖాజీపూర్ నుండి యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం వరకు చేపట్టే సర్వేజన సంకల్ప పాద యాత్రను శుక్రవారం ప్రారంభించారు. అంతకు ముందు అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సీఎం కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. పాదయాత్రలో బీఆర్ఎస్ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య, మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లాల సత్యనారాయణ, ఎస్సీ ఎస్టీ జిల్లా మానిటరింగ్ సభ్యుడు ఎర్మని దుబ్బరాజం, ఖాజీపూర్, మెతె జంగపల్లి సర్పంచులు పెర్క మమత, కాలేరు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ పంజా కవిత, అక్బర్‌పేట-భూంపల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు జీడిపల్లి రవి, నాయకులు లింగాల వెంకట్‌రెడ్డి, పర్శ రాములు తదితరులు పాల్గొన్నారు.

పట్టణాలుగా మార్చేందుకు సర్కార్ కృషి

రైతుబంధు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్

కొండపాక(గజ్వేల్): పల్లెలు పట్టణాలుగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవీ రవిందర్ అన్నారు. కుకునూరుపల్లి మండలంలోని మేదినిపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనుల నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కోల సద్గుణతో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పల్లెలు పట్టణాలుగా చేసేందుకు దశలవారీగా నిధులు మంజూరు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగరాజు, నాయకులు కోల రవీందర్, సాగర్, దేవి నర్సింలు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా కబడ్డీ పోటీలు

మిరుదొడ్డి(దుబ్బాక): సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా ప్రజాహిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మిరుదొడ్డి, అక్బర్‌పేట-భూంపల్లి మండలాలకు చెందిన యువకులకు మిరుదొడ్డి బాలుర, బాలికల ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. పోటీల్లో మిరుదొడ్డికి చెందిన మంజీర టీం ప్రథమ బహుమతి, కాసులాబాద్‌కు చెందిన క్రీడా టీం ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. బహుమతులను ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మామిడి మోహన్‌రెడ్డి ప్రదానం చేశారు. కార్యక్రమంలో మంజీర యూత్ సభ్యులు తోట వెంకట్‌రెడ్డి, చెన్నై లక్ష్మణ్, ఎంపీఏ సభ్యుడు మొగుళ్ల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ నేడు మహతి ఆడిటోరియంలో శివానందలహరి'

గజ్వేల్‌రూరల్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్‌ఆఫ్ గజ్వేల్ స్నేహ, సాహితీ మిత్రబృందం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం రాత్రి శివానందలహరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్ స్నేహ అధ్యక్షుడు మతిన్, సెక్రటరీ ఎల్లం రాజు, ట్రెజరర్ సత్యనారాయణ మాట్లాడారు. గజ్వేల్ పట్టణంలోని మహతి ఆడిటోరియంలో మహాశివరాత్రి జాగరణ సందర్భంగా శనివారం రాత్రి 7 గంటల నుంచి లింగోద్భవ కాలం వరకు లయన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్ స్నేహ, సాహితీ మిత్రబృందం సంయుక్త ఆధ్వర్యంలో శివాని సంగీత మిత్రబృందం, గజ్వేల్ కళాకారులచే శివానందలహరి (నృత్య, గాన సమ్మేళనము) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

◆ పాస్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడిగా ఇసాక్

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ నియోజకవర్గ పాస్టర్ల సమావేశం శుక్రవారం జరిగింది. సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా బి.ఇసాక్, గౌరవ అధ్యక్షుడిగా జి.నవీన్‌కుమార్, ఉపాధ్యక్షుడుగా సీహెచ్.ప్రేమ్‌కుమార్, కార్యదర్శిగా సాల్మన్‌రాజ్, కోశాధికారిగా బి.సుకుమార్ ఎన్నికయ్యారు.

◆ కార్యకర్తలకు అండగా ఉంటా

దుబ్బాక: ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటానని బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు సోలిపేట సతీశ్ రెడ్డి అన్నారు. రాయపోల్ మండలం టేంకంపేట మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తిరుపతి నర్సింలు తండ్రి లక్షయ్య ఇటీవల మృతి చెందాడు. ఆయన కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించారు. అలాగే కొత్తపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త మంతూరి యాదగిరి తల్లి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఆమెను పరామర్శించి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట రాయపోల్ జెడ్పీటీసీ యాదగిరి, తదితరులు న్నారు.

◆ కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలి

నంగునూరు(సిద్దిపేట): కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ చైర్మన్ రాగుల సారయ్య అన్నారు. శుక్రవారం రాజగోపాల్‌పేటలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరు కంటి పరీక్షలు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి, సోమిరెడ్డి, సర్పంచ్ రాజేంద్ర, ఎంపీటీసీ సుమలత, మహిపాల్‌రెడ్డి, కమాల్, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

◆ కేలండర్ ఆవిష్కరణ

సిద్దిపేటజోన్: జిల్లా పీఆర్టీయూ డైరీ, నూతన సంవత్సర క్యాలెండర్‌ను జెడ్పీ చైర్మన్ రోజాశర్మ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం మన ఊరు మన బడి పథకం అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు శశిధర్, ఇంద్రసేనారెడ్డి, లక్ష్మణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

◆ రామాయంపేట కెనాల్‌కు నీటి విడుదల

వర్గల్(గజ్వేల్): కొండపోచమ్మ సాగర్ నుంచి గోదావరి జలాలను రామాయంపేట కెనాల్ ద్వారా సాగుకు తరలించేందుకు వీలుగా శుక్రవారం ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి వర్గల్ మండలం గౌరారం క్రాస్ రెగ్యులేటర్ వద్ద గేట్లు ఎత్తి నీటిని విడుదల చేశారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు నాగరాజు, వైస్‌ఎంపీపీ బాల్‌రెడ్డి, సర్పంచ్ వినోద నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

◆ మానసిక ఒత్తిడికి గురికావొద్దు: డాక్టర్ ఆదిత్య క్రిషఫ్

కొండపాక(గజ్వేల్): పరీక్షల సమయంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావొద్దని మానసిక వైద్యనిపుణుడు డాక్టర్ ఆదిత్య క్రిషఫ్ తెలిపారు. మండలంలోని దుద్దెడ హైస్కూల్లో టీం సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉపన్యాస, క్విజ్, వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు, 9వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్స్ పాడ్స్ అందజేశారు. పరీక్షల సమయంలో విద్యార్థులు తీసుకోవల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆరెపల్లి మహాదేవ్‌గౌడ్, ఎంపీటీసీ బాలాజీ, పిల్లి శిరీష, ఉప సర్పంచ్ గుండెల్లి ఆంజనేయులు, విద్యాకమిటీ చైర్మన్ దోమల ఎల్లం, ఉపాధ్యాయుడు భాకి చంద్ర భాను తదితరులు పాల్గొన్నారు.

◆ గర్భిణులు ఆరోగ్య నియమాలు పాటించాలి

దుబ్బాక: గర్భిణులు ఆరోగ్య నియమాలు పాటించాలని 2వ వార్డు కౌన్సిలర్ గోనేపల్లి దేవలక్ష్మీ సంజీవ రెడ్డిని అన్నారు. శుక్రవారం దుబ్బాక మున్సిపల్ పరిధి చెల్లాపూర్ 2వ వార్డులో గర్భిణులు, బాలింతలకు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గర్భిణుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. వారికి పౌష్టికాహారం పంపిణీ చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం వందన, ఆశ వర్కర్లు, తదితరులున్నారు.

◆ ఏటా ఘనంగా మహాశివరాత్రి

సిద్దిపేటరూరల్: ఏటా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలోని అన్నపూర్ణ సహిత విశ్వేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు జరుగుతాయని ఆలయ అర్చకుడు వేణు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని పుల్లూరులో రెండు రోజులు ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. మొదటి రోజు సుప్రభాత సేవ, అభిషేకం, లింగోద్భవ హారతి జరుగుతాయన్నారు. రెండో రోజు కల్యాణం, భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో సర్పంచ్ పల్లె నరేశ్‌గౌడ్, ఉప సర్పంచ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

◆ వర్గల్ జూనియర్ కళాశాలలో ఆటల పోటీలు

వర్గల్(గజ్వేల్): సీఎం కేసీఆర్ బర్త్‌డే సందర్భంగా మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి సహకారంతో వర్గల్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు నాగరాజు, వైస్‌ఎంపీపీ బాల్‌రెడ్డి, స్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

◆ నాచారంలో పశువైద్య శిబిరం

వర్గల్(గజ్వేల్): వర్గల్ మండలం నాచారంలో శుక్రవారం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ సృజన నేతృత్వంలో జేవీఓ లక్ష్మణ్, ఎల్ఎస్ఏ రాజిరెడ్డి 48 పశువులకు వైద్యపరీక్షలు చేశారు. అవసరమైన మందులు, మినరల్ మిక్చర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్, రైతులు పాల్గొన్నారు.